# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**

**తేదీ:** 26.01.2026

APCRDA ప్రధాన కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్. గారు

ప్రజారాజధాని అమరావతి- రాయపూడిలోని ఏపిసిఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వేడుకలలో కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్. గారు, అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ ఐ.ఏ.ఎస్. గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ గారు జెండా ఆవిష్కరించి, మన రాజ్యాంగం, అది నేర్పిన విలువలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని నడుచుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని దిశానిర్దేశం చేశారు. అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్నందుకు ఉద్యోగులుగా గర్వించాలన్నారు. ఈ బృహత్తర నిర్మాణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ పరిధి మేరకు పాల్గొని ప్రతిభ కనబరుస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ గారి సూచనల మేరకు రాజధాని అమరావతిలో వేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. APCRDA ఆధ్వర్యంలో బహుముఖ అభివృద్ధికి కేంద్రంగా మన ప్రజారాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని, అమరావతిని వివిధ రంగాలలో పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.

సిఆర్డిఏ ఆఫీసులోని అన్ని విభాగాల్లోనూ ప్రతిభ కనబర్చిన పలువురు ఉద్యోగులకు కమిషనర్, అడిషనల్ కమిషనర్ గారు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్డిఏ ప్రధాన కార్యాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సీఆర్డీఏ**

# Andhra Pradesh Capital Region Development Authority (APCRDA),

**Office of the Commissioner,**
5th Floor, Rayapudi Post, Thullur Mandal, Amaravati – 522237

**Press Release**
Date: 26.01.2026

**Commissioner K. Kannababu, IAS, Hoists National Flag at APCRDA Headquarters**

The 77th Republic Day celebrations were held with grandeur on Monday at the APCRDA Headquarters in Rayapudi, Amaravati, the People's Capital. Commissioner K. Kannababu, IAS, and Additional Commissioner A. Bhargava Teja, IAS, participated in the celebrations.

As part of the programme, the Commissioner hoisted the National Flag and addressed the staff, urging everyone to remember and uphold the values enshrined in the Constitution and to discharge their duties in the true spirit of constitutional principles. He stated that employees should take pride in being part of the Amaravati development journey and expressed happiness over the collective efforts and dedication shown by all officers and staff in this large-scale development initiative.

The Commissioner further informed that, under the guidance of the Honourable Chief Minister Shri Nara Chandrababu Naidu and the Honourable Minister for Municipal Administration and Urban Development Dr. Ponguru Narayana, construction activities in the Capital City of Amaravati are progressing at a rapid pace. He stated that APCRDA is building Amaravati as a hub of multi-dimensional development and is shaping the People's Capital into a major destination for investments across various sectors.

On the occasion, the Commissioner and Additional Commissioner presented appreciation certificates to several employees from different departments of the CRDA Office in recognition of their outstanding performance. Senior officials, staff members, and support personnel of the APCRDA Headquarters participated in the programme.

**Commissioner's Office,**
**APCRDA**

ఈనాడు
epaper.eenadu.net

# అమరావతిని పెట్టుబడుల కేంద్రంగా మార్చడమే లక్ష్యం

**తుళ్లూరు:** రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సోమవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఉద్యోగులంతా రాజ్యాంగ స్ఫూర్తితో విధులు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. వివిధ రంగాల్లో పెట్టుబడుల కేంద్రంగా రాజధానిని తయారు చేయటమే సీఆర్డీఏ ధ్యేయమని చెప్పారు. ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజ, ఉన్నతాధికారులు, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు, ఉన్నతాధికారులు

Date : 27/01/2026 EditionName : ANDHRA PRADESH( AMARAVATI GUNTUR ) PageNo :